క్లుప్తంగా

సన్మానం

భూపాలపల్లి రూరల్: పట్టణంలోని సుభాష్‌కాలనీలోని పారిశుద్ధ్య కార్మికులను బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. వారి సేవల వల్లనే కాలనీలు శుభ్రంగా ఉంటున్నాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పాల్గొన్నారు.

ఒకరిపై కేసు నమోదు

మహాముత్తారం: పొలం వద్ద నీరు పారించే క్రమంలో గొడవ జరిగిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని స్థంబంపల్లి పీపీ గ్రామానికి చెందిన రామయ్యను అదే గ్రామానికి చెందిన రాంబాబు అనే వ్యక్తి పొలానికి నీళ్లు పారించుకునే క్రమంలో పారతో కొట్టడంతో రామయ్యకు తలపై గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు రాంబాబుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఇన్‌చార్జ్ ఎస్సై సుధాకర్ తెలిపారు.

కారు, ట్రాక్టర్ ఢీ.. ముగ్గురికి గాయాలు



టేకుమట్ల(రేగొండ): ప్రమాదవశాత్తు కారు, ట్రాక్టర్ ఢీకొనగా ముగ్గురికి గాయాలైన సంఘటన పరకాల–భూపాలపల్లి ప్రధాన రోడ్డు భాగిర్తిపేట క్రాస్ శివారులో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లి వైపు కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ టైర్ పగిలిపోవడంతో డ్రైవర్ నిలిపి ప్రమాద హెచ్చరికలను సైతం ఏర్పాటు చేశాడు. కాగా రేగొండ వైపు నుంచి భూపాలపల్లి వైపునకు వెళ్తున్న ట్రాక్టర్, భూపాలపల్లి నుంచి పరకాలకు వెళ్తున్న కారు నిలిపిన టిప్పర్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్యాంనగర్‌కు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తూముల వెంకట్రావుతో పాటు, కారులో ప్రయాణిస్తున్న జంగేడుకు చెందిన ఆముదాల రాంచందర్, కోడం క్రాంతికి గాయాలు అయ్యాయి. దీంతో చికిత్స నిమిత్తం వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాద స్థలికి చేరుకుని ప్రమాదానికి కారణమైన కారు, ట్రాక్టర్‌ను పక్కకు తొలగించి ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

వేరుశనగ పంట దగ్ధం

● రూ.లక్ష నష్టం



మహాముత్తారం: ఆరుగాలం రైతు కష్టపడి పండించిన వేరుశనగ పంట దగ్ధమైన సంఘటన మండలంలోని మండలంలోని కనుకునూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కనుకునూర్ గ్రామానికి చెందిన పొడెం కిష్టయ్య అనే రైతు మూడు ఎకరాల్లో వేరుశనగ పంటను సాగు చేశాడు. పల్లి కాయ తెంపి కల్లం వద్దనే ఎండబెట్టాడు. కాగా, బుధవారం రాత్రి 10 గంటలకు నిప్పు అంటుకొని వేరుశనగ కాయ కాలిపోయినట్లు తెలిపారు. చేతికొచ్చిన పంట పూర్తిగా కాలి బూడిద కావడంతో బాధిత రైతు బోరున విలపించాడు. సుమారు రూ.లక్ష వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం



ఏటూరునాగారం: రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపీ బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్నర్ మీటింగ్స్ విజయవంతం కావడంతో కార్యకర్తలు, నాయకులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలన్నారు. ప్రతీ బూతు అధ్యక్షుడు కమిటీలను బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో ములుగులో బీజేపీ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం పార్లమెంట్ కన్వీనర్ తక్కలపల్లి దేవేందర్ సిరికొండ రవీంద్ర చారి, తెలంగాణ పాలసీ రీచార్జ్ ఇన్‌చార్జ్ రాజు నాయక్, జిల్లా నాయకుడు జవహర్, జిల్లా అధికార ప్రతినిధి దొంతి రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గండెపల్లి సత్యం, మాదరి హరిబాబు, చక్రి పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్



గణపురం పోలీస్‌స్టేషన్‌లో రేగొండ కాంగ్రెస్ నాయకులు

చిట్యాల: బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పరస్పర బహిరంగ చర్చలకు వేదికలకు ప్రతి సవాల్‌గా విసురుకున్న నేపథ్యంలో చిట్యాల పోలీసులు ముందస్తుగా బీఆర్ఎస్ నేతలను గురువారం తెల్లవారుజామున అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని సాయంత్రం సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. అరెస్ట్ చేసిన వారిలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, సట్ల రవి, ఏరుకొండ రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్‌రెడ్డి, నాయకులు దావు వీరారెడ్డి, నిమ్మగడ్డ రాంబాబు, కామిడి రత్నాకర్‌రెడ్డి, కత్తి సంపత్, ఎండీ రాజ్‌మహ్మద్, బందెల నరేష్, తౌటం నవీన్, వివిధ మండలాల సర్పంచ్‌లు, ముఖ్య నాయకులు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సీ), మార్కెట్ గ్రామ కూడలిలలో దహనం చేశారు. దంతో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చే రుకుని వారిని అడ్డుకుని ఎంపీటీసీ అనిల్‌తో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకున్నారు.

మొగుళ్లపల్లి: జిల్లా కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ చర్చలకు ఇరు పార్టీల నాయకులు వెళ్లకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇరు పార్టీల నాయకులను పోలీసులు గురువారం ముందస్తు అరెస్టులు చేసినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. కాంగ్రెస్ నాయకులను స్థానిక పోలీస్ స్టేషన్‌లో, బీఆర్ఎస్ నాయకులను చిట్యాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

టేకుమట్ల: నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరస్పర ఆరోపణలు చేసుకోవడంతో పాటు గురువారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో చర్చావేదికకు సవాల్ విసరగా శాంతి భద్రతల దృష్ట్యా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. కాంగ్రెస్ నాయకులను మొగుళ్లపల్లి, బీఆర్ఎస్ నాయకులను చిట్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఏఎస్సై ఇంతియాజ్ తెలిపారు.

రేగొండలో..



చిట్యాల: అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

రేగొండ మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి కాంగ్రెస్ నాయకులను గణపురం, బీఆర్ఎస్ నాయకులను రేగొండ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సామాన్యుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం



రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహదేవపూర్: కేంద్రం ప్రభుత్వం నిత్యావసర సరుకులు, వంటగ్యాస్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని సర్పంచ్ శ్రీపతిబాపు, బీఆర్ఎస్‌పార్టీ మంథని నియోజకవర్గ మహిళా ఇన్‌చార్జ్ కేదారి గీతా అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అంబానీ, అదానిలకు కొమ్ము కాస్తు గ్యాస్ ధరలు విపరీతంగా పెంచిందని అన్నారు. నరేంద్రమోదీ గ్యాస్ రెట్లు అధికంగా పెంచి మహిళను సామాన్య ప్రజలను చాలా ఇబ్బందుల్లో నెడుతున్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడే బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత మనోహర్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామయ్య, చల్ల ఒదేలు, జిల్లా గ్రంథాలయం సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బాపు రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జక్కయ్య పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి తీర్చడమే ట్రస్టు లక్ష్యం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నాయకులు

కాటారం: ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పుట్ట లింగమ్మ ట్రస్టు మధ్యాహ్న భోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సద్వలి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాల విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా గురువారం సద్వలి, బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు భోజనం వడ్డించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల ఆకలి తెలిసిన నాయకుడు పుట్ట మధు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్ వంగల రాజేందర్‌చారి, మండల ఉపాధ్యక్షుడు గాలి సద్వలి, గంట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



విద్యార్థి రాజ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్

చిట్యాల: పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరధృతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ గెట్ టు గెదర్ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా రాబోయే పది రోజుల నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. క్రమశిక్షణతో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్యాలతో అలరించాయి. ఈ సందర్భంగా నృత్యంలో ప్రతిభ కనబర్చిన రాజకుమార్‌ను సన్మానించారు. క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, లెక్చరర్లు కర్నాజి, బాలకృష్ణ, ఉమాదేవి, శ్రీనివాస్, సురేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పూజారులు

మంగపేట: మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని పూజారులు ప్రతాపురం శ్రీనివాసాచార్యులు, వంశీకుమారాచార్యులు, కలకోట గోపాలాచార్యులు ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని పూజారులు మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణ నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. ఉదయం 06 గంటలకు సుప్రభాత సేవా కాలం, 07 గంటలకు ప్రబోధకి, 7:30 గంటలకు వశ్వక్షేన ఆరాధన, స్వస్తిపుణ్యాహవచనము, పంచకలశ స్థాపన, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు దేవతా మూర్తులకు కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. కల్యాణం అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందచేసి అన్నప్రసాద వితర కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమ నిర్వహణకు విరాళాలు అందించి సహకరించిన దాతలకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం

వెంకటాపురం(ఎం): మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడిగా అలువాల ఐలయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఎన్నికలు నిర్వహించగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా బొమ్మెడ చిన్న సాంబయ్య, కార్యదర్శిగా అలువాల కోటయ్య, కార్యవర్గ సభ్యులుగా సురేష్, నర్సయ్య, రవీందర్, కుమారస్వామి, కోటయ్య, సుభాష్ నియమించినట్లు పేర్కొన్నారు.

పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న సత్యనారాయణ

మల్హర్: మండలంలోని తాడిచర్ల చీటిపల్లి గ్రామంలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ సుంకరి సత్యనారాయణ గురువారం పరిశీలించారు. రూ.5లక్షల వ్యయంతో సీసీ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట వార్డు సభ్యుడు బండి స్వామి ఉన్నారు.

పోలీసుల దాడులు



బెల్లంపానకం పారబోస్తున్న అధికారులు

కాటారం: మండలంలోని కొత్తపల్లిలోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ సీఐ ప్రశాంతి ఆధ్వర్యంలో ఎస్సై గంగాధర్, సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. 400 లీటర్ల బెల్లంపానకం పారబోసి తయారీ సామగ్రిని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కానిస్టేబుల్స్ వెంకట్‌రాజు, కోటేశ్వర్ పాల్గొన్నారు.

'కంటివెలుగు' శిబిరం ప్రారంభం



కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

కాటారం: మండలంలోని వీరాపూర్ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ రమేశ్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. గ్రామస్తులు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కంటిఅద్దాలు అందించడం జరుగుతుందని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి రెఫర్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, వైద్యులు మౌనిక, లింగమూర్తి పాల్గొన్నారు.

దాడులు సరికాదు

భూపాలపల్లి రూరల్: ప్రతి పక్షాలపై దాడులు చేయడం సరికాదని తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు మొక్కిరాల జనార్దన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు రాళ్లతో, కోడిగుడ్లతో దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.

సోలార్ దీపాల పంపిణీ



సోలార్ దీపాలను అందిస్తున్న తిరుపతి

మల్హర్: మండలంలోని మల్లెంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులుకు సోలార్ దీపాలను పంపిణీ చేసినట్లు డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడ్కో సంస్థ వారు అందించిన ల్యాంప్‌లను 22 మంది విద్యార్థులకు అందించినట్లు తెలియజేశారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యారులకు రెడ్కో సంస్థ చేయుతనివ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జలజ, ఉపాధ్యాయుడు మధు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్‌పై అవగాహన



మాట్లాడుతున్న ఎంపీపీ మల్హల్‌రావు

మల్హర్: మండలంలో స్వచ్ఛ భారత్ మిషన్ రెండవ దశ అములుపై తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో స్వచ్ఛ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ మంద వెంకటేష్, ఎస్బీఎం జిల్లా కోఆర్డినేటర్ భాస్కరెడ్డి పంచాయతీ సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఓడీఎఫ్, సుస్థిరత తడి, పొడి చెత్త నిర్వహణ, వ్యర్థ నీరు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదిత స్వచ్ఛ మెలకువల గురించి పవర్ పాయింట్ ప్రజెంట్ ద్వారా వివరించారు. రెండవ రోజు గ్రామ పంచాయతీ శానిటేషన్ ప్లాన్, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్డి గుంతలు తదితర వాటి గురించి ట్రెనింగ్ ఇవ్వడం జరగుతుందని తెలిపారు. మూడవ రోజులు పంచాయతీ కార్యదర్శులు శానిటేషన్ ప్లాన్ తయారు చేసి మండల కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జెడ్పీటీసీ అయిత కొమల రాజిరెడ్డి, ఎంపీడీఓ నరసింహామూర్తి, పంచాయతీ అధికారి విక్రమ్, ఏపీఎం కమల, సర్పంచ్‌లు, కార్యదర్శులు, వీఓఏలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: ఈనెల 4న నిర్వహించతలపెట్టిన రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పుల్లా మల్లయ్య కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు అంబేడ్కర్ వాదులు, మేధావులు, దళిత సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు. జెబి రాజు, కే నాగయ్య సారథ్యంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఉన్న ఈ సంఘంలో చేరి బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లయ్య, ప్రేమ్ సాగర్ , అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, ఘణపురం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, మొగుళ్లపెల్లి మండల అధ్యక్షుడు బండారి రామస్వామి, మంగళపల్లి శ్రీనివాస్, చిట్యాల మండల నాయకులు గుర్రం రాజమౌళి, గుర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 10న హైదరాబాద్‌లో తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ బచావో వాల్‌పోస్టర్‌ను పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రత్నం కిరణ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో జరిగే సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులందరు ఏకం కావాలని పిలుపునిచ్చారు. నీళ్లు, నిధులు, నియమాకాల కోసం సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన వచ్చిందన్నారు. కేసీఆర్ కొత్త డ్రామాతో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మారుస్తూ తెలంగాణ వాదాన్ని మర్చిపోయారని ఆరోపించారు. టీజేఎస్ పార్టీ అధినేత ప్రొఫెసర్ కొదండరామ్ ఆధ్వర్యంలో తెలంగాణ బచావో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం నాయకులు కామేర గట్టయ్య, బాపు, శ్రీనివాస్, జనార్ధన్, విజేందర్, శ్రీనివాస్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు



ట్రాక్టర్‌లో మట్టి నింపుతున్న ప్రొక్లెయిన్

మల్హర్: మండలంలో పాత రుద్రారం గ్రామంలో గురువారం కొంత మంది ఎలాంటి అనుతులు లేకుండా మట్టి అక్రమ రవాణా చేపట్టారు. రుద్రారం శివారులోని 285, 286 సర్వే నంబర్ పరిధిలోని ప్రభుత్వ భూమిలో ప్రొక్లెయిన్ సాయంతో పదుల సంఖ్యల ట్రాక్టర్లలో లోడ్ చేసి కాటారంలో ఇటీవల వెలిసిన వెంచర్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. అక్రమ మట్టి దందా కొనసాగుతున్న సంబంధిత అధికారులు పట్టికోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై తహసీల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా మట్టి తరలిస్తున్న సమాచారం రావడంతో ఆర్ఐ సరితను సంఘటన స్థలానికి పంపించినట్లు తెలిపారు. వాహనాలు ఏమీ లేక పోవడంతో వెనుదిరిగిందన్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

శ్రీపాదరావు సేవలు మరువలేనివి



మల్హర్: కేక్ కట్‌చేస్తున్న నాయకులు



కాళేశ్వరంలో..

ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలకు మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీపాదరావు అందించిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శ్రీపాదరావు జయంతిని పలు మండలాల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రీపాదరావు విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మంథని నియోజకవర్గానికి శ్రీపాదరావు చేసిన సేవలను స్మరించుకున్నారు.

- కాటారం/మల్హర్/కాళేశ్వరం/మహదేవపూర్/మహాముత్తారం



మహదేవపూర్: శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



కాటారంలో..



మహాముత్తారంలో..